సంపుటి :02 సంచిక :94 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

ఉష్ణోగ్రతలు

కనిష్టం : 26

గరిష్టం : 32

సోమవారం 26, మే 2025

# చివరి రోజు భక్త జనహోరు

## కాళేశ్వరంలో ముగిసిన సరస్వతీ పుష్కరాలు

### పూర్ణాహుతితో వైభవంగా ముగిసిన హోమాలు

05

### సమన్వయంతో సక్సెస్ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే



- 12 రోజులపాటు భక్తులతో కిక్కిరిసిపోయిన త్రివేణి సంగమం
- తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తజనం
- భక్తి పారవశ్యంతో ఉప్పొంగిపోయిన భక్తులు
- ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్
- ముగింపును పురస్కరించుకుని ఆకట్టుకున్న డ్రోన్ షో
- ఆఖరి రోజు పుష్కర స్నానం ఆచరించిన సీఎస్ రామకృష్ణారావు, ప్రత్యేక స్పెషల్ సెక్రటరీ

అక్షరదర్బార్, కాళేశ్వరం: దక్షణ కాశీ అయిన కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో సరస్వతీ పుష్కరాలు చివరి రోజు, సోమవారం శివుడికి అత్యంత పవిత్రమైన రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి దర్శనం కోసం వచ్చారు. త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించి ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈనెల 15న భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ మండలం లోని కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద సరస్వతీ పుష్కరాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు తదితరులు సరస్వతీ పుష్కరాల ప్రారంభ కార్యక్రమానికి హాజ రయ్యారు. 12 రోజులపాటు సరస్వతి పుష్కరాలు విజయవంతంగా జరిగాయి. తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు కాళేశ్వరం తరలివచ్చి పుష్కర స్నానం ఆచరించారు. ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆదివారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కూడా పుష్కర స్నానం ఆచరించి ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. చివరి రోజు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, ప్రత్యేక స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ కాళేశ్వరం సందర్శించి పుష్కర స్నానం ఆచరిం చారు. ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పుష్కర స్నానం ఆచరించి ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పటికీ అన్ని శాఖల అధికారులను సమన్వయ పరుస్తూ సరస్వతి పుష్క రాలను సక్సెస్ చేయడంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే సఫలీకృతం అయ్యారు. పుష్కరాల ముగింపును పురస్కరించుకుని త్రివేణి సంగమం ఘాట్ వద్ద జరిగిన డ్రోన్ షో భక్తులను ఆకట్టుకుంది.

---

# నేడో రేపో



- పీసీసీ పదవులపై కదలిక
- హస్తినలో కాంగ్రెస్ పెద్దలతో సీఎం, పీసీసీ అధ్యక్షుడి మంతనాలు
- పీసీసీ కార్యవర్గం కూర్పునకు తుదిరూపు
- ఉమ్మడి వరంగల్ నుంచి ఆశావహులు
- వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రెడ్డి సామాజికవర్గం నుంచి రేసులో నాయిని
- ఎస్టీ సామాజికవర్గం నుంచి బలరాం నాయక్, బెల్లయ్యనాయక్
- ఉపాధ్యక్ష పదవి దాదాపు దొమ్మటికి ఖరారు?

02



05

# 'సూపర్' హాస్పిటల్ ఐకాన్

- నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు
- ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసి పనుల పురోగతిపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష
- వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలన

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో అత్యంత వివాస్ప దంగా పేరొందిన ఠాణా అది. అక్కడ నిత్యం ఏదో ఒక సంఘటన చోటుచేసుకోవడం అది సంచలనానికి దారితీయడం కొంతకాలంగా జరుగుతూ వస్తోంది. స్థానికంగా నెలకొన్న పరిస్థితులు, రాజకీయ గ్రూపుల మధ్య వర్గ పోరుతో శాంతిభద్రతలకు విఘాతం కలుగు తోంది. ఫలితంగా సిఫార్సు లేఖలతో పోస్టింగ్లో చేరుతున్న పోలీస్ అధికారులు కొద్దిరోజులకే ఇంటి దారి పడుతున్నారు. మూడేళ్ల కాలంలో ఇప్పటి వరకు నలుగురు ఇన్స్పెక్టర్లు బదిలీ కావడం అక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది. దీంతో ఆ ఠాణాలో పని చేయాలంటే సీనియర్ ఇన్ స్పెక్టర్లు సైతం జంకే పరిస్థితులు నెలకొన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి.

– అక్షరదర్బార్, హనుమకొండ ప్రతినిధి:




03

# వామ్మో మిల్స్ కాలనీ..!

## ఇక్కడ వివాదాలు కామన్

- ఈ ఠాణా పేరు చెబితేనే అధికారుల్లో వణుకు
- మూడేళ్లలో నలుగురు బదిలీ
- మితి మీరిన రాజకీయం
- నేతలకు పోలీసుల సలాం
- శాఖ పరువు పోతున్నా పట్టని వైనం

# రోడ్డుపై బైఠాయించిన రైతులు

- **ధాన్యం కొనట్లేదని రహదారిపై వంట వార్పు**
- **భారీగా నిలిచిన వాహనాలు**

అక్షర దర్బార్, మల్హర్ : మండల కేంద్రమైన తాడిచెర్లలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని కొనడంలేదంటూ సోమవారం తాడిచెర్ల-మల్లారం ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఇటు తాడిచెర్ల, అటు పెద్దతూండ్ల రోడ్డుకు అడ్డంగా వాహనాలు వెళ్లకుండా ట్రాక్టర్ అడ్డంపెట్టి రోడ్డుపై టెంట్ వేసి ధాన్యం కొనుగోలు చేసేంతవరకు ఆందోళన విరమించేది లేదంటూ రైతులు రోడ్డుపై బిష్మించి కూర్చున్నారు. ధాన్యం అమ్ముకోవడానికి కల్లంలో పోసి వారాలు గడుస్తున్నా కాంటాలు పెట్టె దిక్కులేదని మండిపడ్డారు. ఒకవైపు కొనుగోలు చేయక, మరోవైపు అకాల వర్షంతో ధాన్యం తడిసి మొలకలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి చివరిగింజ వరకు కొంటామని కంటితుడుపు చర్యగా చెప్పడమే తప్ప ఆచరణకు నోచుకోవడం లేదని వాపోయారు. ఆరుగాలం కష్టపడి, ఎన్నో ప్రయాసాలకు ఓర్చుకుని, వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకుందామని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోస్తే ధాన్యం మ్యాచర్ వచ్చిన విక్రయించడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం తూకం వేయడానికి గన్ని సంచులు ఇచ్చి వారాలు గడుస్తున్నా హమాలీలు కాంటాలు పెట్టడం లేదని అసహనం వ్యక్తం చేశారు. లారీల కొరత ఉందంటూ నిర్వాహకులు కుంటి సాకులు చెబుతూ దాటవేస్తున్నారని మండిపడ్డారు. ఇటు కొనుగోలు చేయక, అటు అకాల వర్షాలకు భయాందోళనకు గురై ధాన్యాన్ని ప్రయివేటు దళారులకు అమ్మేందుకు కొందరు రైతులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వేగంగా కొనుగోలు చేయాలని కోరుతున్నారు.







## నేడో.. రేపో

# పీసీసీ పదవులపై కదలిక !

**ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(పీసీసీ) రాష్ట్ర కార్యవర్గానికి సంబంధించిన పదవులు పార్టీ క్యాడర్ను ఊరిస్తూ వస్తున్నాయి. ఆశావహులందరూ ఊపిరి బిగబట్టి వాటి కోసం ఎదురుచూస్తున్నారు. క్యాడర్కు పదవుల కట్టబెట్టే పనిలోనే ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ ఆదివారం రాత్రి ఢిల్లీలోని ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్తో భేటీ అయ్యారు. ఆయనతో సుమారు మూడు గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ పరిణామాలను బట్టి చూస్తే నేడో.. రేపో పీసీసీ కార్యవర్గ కూర్పుపై అధిష్ఠానం నుంచి అధికార ప్రకటన వస్తుందని తెలుస్తున్నది.**

- **హస్తినలో కాంగ్రెస్ పెద్దలతో సీఎం, పీసీసీ అధ్యక్షుడి మంతనాలు**
- **పీసీసీ కార్యవర్గ కూర్పునకు తుదిరూపు.. నేడో రేపో ప్రకటన**
- **ఉమ్మడి వరంగల్ నుంచీ ఆశావహులు**
- **వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రెడ్డి సామాజికవర్గం నుంచి నాయిని**
- **ఎస్టీ సామాజికవర్గం నుంచి బలరాం నాయక్, బెల్లయ్యనాయక్**
- **ఉపాధ్యక్ష పదవి దాదాపు దొమ్మటికి ఖరారు?**

**అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి :**

తెలంగాణలో బీసీ రిజర్వేషన్లను 42శాతం పెంచేందుకు శాసనసభలో ఆమోదించిన బిల్లును కేంద్రానికి పంపించిన నేపథ్యంలో రాష్ట్రానికి చెందిన బీసీ క్యాబినెట్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సోమవారం ఢిల్లీలోని ఏఐసీసీ జాతీయ కార్యాలయంలో సామాజిక న్యాయసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ ముందుగానే ఢిల్లీకి చేరుకున్నారు. ఆదివారం ఈ మేరకు పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్తో భేటీ అయ్యారు. ఈ భేటీలో పీసీసీ రాష్ట్ర కార్యవర్గ కూర్పుపైనే చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. భేటీలో సీఎం, పీసీసీ అధ్యక్షుడు కార్యవర్గ కూర్పు ఇప్పటికే ఆలస్యమైందని, ఇప్పటికైనా కూర్పును ఒక కొలిక్కి తెస్తే బాగుంటుందని వేణుగోపాల్ను కోరినట్లు తెలిసింది. దీంతో సామాజిక వర్గాల వారీగా పదవులు కట్టబెట్టే యోచనలో అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం.

**- భారీగా ఆశావహులు..**

పీసీసీ కార్యవర్గ పదవులు దక్కించుకునేందుకు ఎంతో మంది ఆశావహులు పావులు కదుపుతున్నారు. అధిష్ఠానం తొలుత వర్కింగ్ ప్రెసిడెంట్లు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు ఎంపికైన వారి జాబితాను మాత్రమే ప్రకటించే అవకాశం కనిపిస్తున్నది. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నలుగురు లేదా ఐదుగురికి అవకాశం ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. వీరిలో ఒక ఎమ్మెల్యే, ఒక ఎంపీ ఉండవచ్చని సమాచారం. ఓసీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఒక్కో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కేటాయించే అవకాశమూ లేకపోలేదు. ఎంపీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి బలరాం నాయక్, ఎమ్మెల్యేల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పోటీలో ఉన్నట్లు విశ్వసనీయమైన సమాచారం. మంత్రి పదవులు ఆశించి, భంగపడిన వారిలో ఎక్కువ మంది ఎమ్మెల్యేలు కూడా పీసీసీ కార్యవర్గంలో పదవులు కోరుకుంటున్నారని తెలిసింది. ఈ మేరకు అధిష్ఠానం వారికి పదవులు కట్టడంపైనా దృష్టి సారిస్తున్నదని తెలిసింది.

## ఉమ్మడి వరంగల్ నుంచి..

**పీసీసీ పదవుల రేసులో రెడ్డి సామాజికవర్గం నుంచి చామల కిరణ్ కుమార్రెడ్డి, రోహిన్రెడ్డితో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి ఉన్నారు. వీరు పీసీసీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పదవిని ఆశిస్తున్నారు. ఎస్టీ సామాజిక వర్గం నుంచి మానుకోట ఎంపీ బలరాం నాయక్, కార్పొరేషన్ చైర్మర్ బెల్లయ్యనాయక్ ఇదే పదవిని ఆశిస్తున్నారు. వీరద్దరూ మానుకోట జిల్లాకు చెందిన వారే కావడం విశేషం. అలాగే వరంగల్ పార్లమెంటరీ సెగ్మెంట్ నుంచి పార్టీ నేత దొమ్మటి సాంబయ్య పేరు పీసీసీ ఉపాధ్యక్ష పదవికి వినిపిస్తోంది. ఒకవేళ ఆ పదవి లభించని పక్షంలో అధిష్ఠానం ఆయనకు హనుమకొండ జిల్లా డీసీసీ పదవి కట్టబెట్టే అవకాశం ఉందని టాక్. పీసీసీ కార్యవర్గం కూర్పు తర్వాత అధిష్ఠానం డీసీసీ పదవులపై దృష్టి సారిస్తుందని తెలిసింది.**

**- 2017 నుంచి పార్టీలో ఉన్నవారికే..**

2017 నుంచి కాంగ్రెస్లో ఉంటూ పార్టీ కోసం నిబద్ధతతో పనిసిన వారికే పీసీసీ కార్యవర్గంలో చోటుకల్పిస్తామని ఇప్పటికే పార్టీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అధిష్ఠానం జిల్లాల వారీగా ఆశావహుల పేర్లను సామాజిక వర్గాల వారీగా తీసుకున్నది. జిల్లా ఇన్ఛార్జి మంత్రుల అభిప్రాయాలను సైతం పరిగణలోకి తీసుకున్నది. ఎవరికి ఏ పదవి ఇవ్వాలనే అంశంపై అధిష్ఠానానికి ఇప్పటికే స్పష్టత ఉందనే సమాచారం. ఒక్కో పదవికి ముగ్గురి పేర్లను పీసీసీ ప్రతిపాదించినట్లు సమాచారం. ఏ ఒక్క సామాజికవర్గానికి రెండు పదవులు ఇవ్వకూడదనే నిర్ధారణకు అధిష్ఠానం వచ్చినట్లు తెలిసింది.

**- కేబినెట్ విస్తరణపైనా..**

తెలంగాణలో మంత్రి వర్గ విస్తరణపైనా సీఎం, పీసీసీ అధ్యక్షుడు అధిష్ఠాన పెద్దలతో చర్చలు సాగిస్తున్నట్లు సమాచారం. ఒకే సామాజికవర్గానికి చెందిన అనేక మంది మంత్రి పదవులు ఆశిస్తుండటం పార్టీకి కొన్ని చిక్కులు తలెత్తాయి. రాష్ట్రంలో మాదిగల జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ, ఆ సామాజిక వర్గానికి తక్కువ మంత్రులు వచ్చాయని ఇప్పటికే అనేక విమర్శలు ఉన్నాయి. ఎస్సీ వర్గీకరణను దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో అమలు చేస్తున్నందువల్ల మాదిగలకూ మంత్రి పదవు దక్కాలని ఆ సామాజికవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

# నూతన తహసీల్దార్ కు సన్మానం



అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండల నూతన తహసీల్దారుగా బదిలీపై వచ్చిన గుజ్జల రవీందర్ రెడ్డిని సోమవారం నడికూడ మండల తాజా మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# పూర్వ విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ

అక్షర దర్బార్, చిట్యాల : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత చదువులను అందుకోలేక నిరుద్యోగులుగా మిగిలిన పూర్వ విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గోల్కొండ భిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2017 నుండి ఇప్పటివరకు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి పైచదువులను అందుకోలేక నిరుద్యోగులుగా మిగిలిపోయిన వారికి గురుకుల విద్యాసంస్థ ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో వృత్తి నైపుణ్య శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 18 నుండి 25 సంవత్సరాల లోపు వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.



# హలో మాదిగ.. చలో వరంగల్

అక్షర దర్బార్, పరకాల : భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న ఢిల్లీ నుండి వరంగల్ నగరానికి విచ్చేయుచున్న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల శ్రేణులు పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం పరకాల పట్టణ కేంద్రంలో పరకాల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సిలువేరు ప్రవీణ్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా రుద్రపోగు సురేష్ మాదిగ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నవోదయలో 'న్యూ హరీష్' ప్రతిభ

## అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్

అక్షర దర్బార్, తొర్రూరు : నవోదయ ఎంట్రన్స్ పరీక్ష ఫలితాల్లో తొర్రూరు పట్టణ కేంద్రంలోని న్యూ హరీష్ అకాడమీ విద్యార్థులు సీటు సాధించారు. దంతాలపల్లి మండలంలోని పెద్దముప్పారం గ్రామానికి చెందిన గోడిశాల జోనని, తొర్రూరు మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మరాపు స్ఫూర్తి, నెల్లికుదురు మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామానికి చెందిన కందగట్ల విశ్వాంక్ భద్రలను సోమవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ అభినందించి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... చిన్న వయసులో నవోదయ ఎంట్రెన్స్ ఫలితాల్లో సీటు సాధించడం అభినందనీయమని, ఇంత మంచి ప్రతిభవంతులైన విద్యార్థులను వెలికి తీసిన న్యూ హరీష్ అకాడమీ నిర్వాహకులు తండా హరీష్ ను అభినందించారు.






# వామ్మో.. మిల్స్ కాలనీ...!

- ఇక్కడ వివాదాలు కామన్
- ఈ ఠాణా పేరు చెబితేనే అధికారుల్లో వణుకు
- మూడేళ్లలో నలుగురు బదిలీ
- మితి మీరిన రాజకీయం
- నేతలకు పోలీసుల సలాం
- శాఖ పరువు పోతున్నా పట్టని వైనం

అక్షరదర్బార్, హనుమకొండ ప్రతినిధి:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో అత్యంత వివాస్పదంగా పేరొందిన ఠాణా అది. అక్కడ నిత్యం ఏదో ఒక సంఘటన చోటుచేసుకోవడం అది సంచలనానికి దారితీయడం కొంతకాలంగా జరుగుతూ వస్తోంది. స్థానికంగా నెలకొన్న పరిస్థితులు, రాజకీయ గ్రూపుల మధ్య వర్గపోరుతో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోంది. ఫలితంగా సిఫార్సు లేఖలతో పోస్టింగ్లో చేరుతున్న పోలీస్ అధికారులు కొద్దిరోజులకే ఇంటి దారి పడుతున్నారు. మూడేళ్ల కాలంలో ఇప్పటి వరకు నలుగురు ఇన్స్పెక్టర్లు బదిలీ కావడం అక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది. దీంతో ఆ ఠా ణా లో పని చేయాలంటే సీనియర్ ఇన్స్పెక్టర్లు సైతం జంకే పరిస్థితులు నెలకొన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి.

### మితి మీరిన రాజకీయ జోక్యం

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని మిల్ కాలనీ పోలీస్ స్టేషనకు ఒక ప్రత్యేకత ఉందనే చెప్పాలి. ఆ ప్రాంతం మురికివాడల తో కూడుకుని ఉన్నందున నిత్యం ఘర్షణలు జరుగుతుంటాయి. ట్రై సిటీలో అత్యధిక రౌడీ లు ఉన్న పోలీస్ స్టేషన్ కూడా కావడంతో అక్కడ గొడవలు జరగడం కామన్ గా మారింది. కొంత కాలంలో కిందట గ్రూపులుగా వీడిపోయిన రౌడీలు ఒకరి పై ఒకరు కత్తులు దూసుకున్నారు. ఈ వరుస ఘటనలు అప్పటి పోలీస్ అధికారులకు తలనొప్పి మారడం తో మోస్ట్ వాంటెడ్ గా ఉన్న వారిపై నగర బహిష్కరణ విధించారు. పద్ధతి మార్చుకొని వారిని ఎన్కౌంటర్ చేసారు. మారిన పరిస్థితుల దృష్ట్యా అక్కడ పేరు మోసిన రౌడీలు రాజకీయాల్లో చేరారు. అధికార పార్టీకి చెందిన నేతలతో చెట్టా పట్టాల్ వేసుకుని తిరుగుతూ సెటిల్ మెంట్లు చేస్తున్నారు. తమ చెప్పు చేతల్లో ఉండే అధికారులకు పోస్టింగ్ లు కట్టబెట్టి నయా పోలీస్ వ్యవస్థ ను నడిపిస్తున్నారనే ఆరోపణలు న్నాయి. కొంత మంది అధికారులు ఏకంగా నేతల వద్ద స్వామి భక్తి ని చాటుకునేందుకు ఏం చేయడానికైనా వెనకాడటం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అమాయకుల పై కేసు లు పెట్టడం, చిత్ర హింసలకు గురి చేయడం లాంటి తప్పుడు పనులకు పాల్పడుతున్నట్లు పలు సంఘటనలు చెప్పకనే చెబుతున్నాయి.

### మూడేళ్లలో నలుగురు

గడిచిన మూడేళ్లలో మిల్స్ కాలనీ పీఎస్ లో ఇన్స్పెక్టర్ గా చేరిన నలుగురు అధికారులు బదిలీ బాట పట్టారు. నలుగురిలో ఒక్కరు కూడా రెండేళ్లు పూర్తిస్థాయిలో అక్కడ పని చేయలేక పోయారు. ఇటీవల సస్పెండ్ అయినా ఇన్స్పెక్టర్ వెంకటరత్నం పై అనేక ఆరోపణలు ఎదుర్కొన్నారు. చనిపోయిన వ్యక్తి పై కేసు నమోదు చేయడం, హత్య కేసులో ఉన్న మహిళను లైంగిక వేధింపులకు గురి చేయడం లాంటి ఆరోపణల నేపథ్యంలో సీపీ అతడిని సస్పెండ్ చేసారు. అంతకు ముందు పని చేసిన అధికారుల పరిస్థితి అంతే. వారు కూడా ఆరు నెలలు పాటు పని చేయలేక పోయారు. ఈ నేపథ్యంలో ఈ పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ విధుల్లో చేరేందుకు సీనియర్లు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. 2007 బ్యాచ్ కి చెందిన అధికారులు ఇక్కడ పోస్టింగ్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. గత అనుభవాల దృష్టిలో ఉంచుకొని వారి శ్రేయోభిలాషులు పోస్టింగ్ కు దూరంగా ఉండాలని సూచన చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.



# షార్ట్ సర్క్యూట్ తో గృహోపకరణాలు దగ్ధం

## -చర్చిలో పేలిన ఫ్రిడ్జ్, పలు ఇళ్లల్లో కాలిపోయిన ఎలక్ట్రిక్ పరికరాలు

అక్షర దర్బార్, చిట్యాల : విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ మూలంగా చిట్యాల మండల కేంద్రంలోని చర్చిలో ఫ్రిడ్జ్ టీవీలు పెద్ద శబ్దంతో పేలిపోయాయి ఇంటి సామగ్రి దగ్ధమైంది. దీనితోపాటు పలు గృహాలలోని ఫ్యాన్లు, కూలర్లు, టీవీలు విద్యుత్తు పరికరాలు కాలిపోయిన ఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. ఉదయం చర్చి ఫాదర్ రమేష్ తన భార్య రజిత, కూతురుతో కలిసి ఆసుపత్రికి వెళ్లారు. ఈ క్రమంలో ఇంట్లో నుండి పెద్ద శబ్దంతో పాటు పెద్ద ఎత్తున పొగలు బయటకు రావడంతో స్థానికులు విషయాన్ని పాస్టర్ రమేష్ కి తెలిపారు. ఆయన ఇంటికి వచ్చి తలుపు తీయగా ఇంటిలోని వస్తువులు కూలర్ టీవీ ఫ్రిడ్జ్ పూర్తిగా కాలి పోయాయి. విద్యుత్తు వైర్ల నుండి ఒక్కసారిగా పెద్ద ఎత్తున విద్యుత్తు ప్రసారం కావడంతో స్థానిక పోలీస్ స్టేషన్ తో పాటుగా పలువురి ఇళ్లలోని ఫ్యాన్లు ఇతర సామాగ్రి సైతం కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. ఉదయం వీచిన గాలి మూలంగా 11 కెవి వైరు తెగి 33 కెవి లైన్ కు తాకడంతో ఒక్కసారిగా విద్యుత్తు ఎక్కువ మొత్తంలో ప్రసారం జరిగి మంటలు లేచి ప్రమాదం జరిగిందని పలువురు తెలుపుతున్నారు . అయితే ఇందుకు సంబంధిత అధికారుల నిర్లక్ష్యమే కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఘటనకు పూర్తి బాధ్యత ట్రాన్స్ కో అధికారులే వహించాలని జరిగిన నష్టానికి తగిన నష్టపరిహారాన్ని చెల్లించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనలో దాదాపు రెండు లక్షల ఆస్తి నష్టం సంభవించినట్లు తెలిసింది. ఘటనపై ఆర్ఐ రాజేందర్ విచారణ చేపట్టారు.



# కోటి మంది మహిళలు కోటీశ్వరులే లక్ష్యం

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- దుగ్గొండి మండల సమాఖ్య మహాజన సమావేశం
- రూ.12 కోట్ల బ్యాంక్ రుణాల చెక్కును మహిళలకు అందజేత

అక్షర దర్బార్, నర్సంపేట: రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం దుగ్గొండి మండల కేంద్రంలోని ప్రశాంతి మండల సమైక్య కార్యాలయంలో మహిళా మహాజన సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలానికి చెందిన పలు మహిళా సంఘాలకు రూ.12 కోట్ల బ్యాంకు రుణాల చెక్కును మహిళా సంఘాల బాధ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా భావించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పావలా వడ్డీతో రుణాలు అందించడం ప్రారంభించి మహిళల ఆర్థికాభివృద్ధికి నాంది పలికిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. త్వరలో మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళలు తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు.





# గుర్తూరులో జోరుగా
# అక్రమ మట్టి దందా

**నల్లరేగడిని ఇటుక బట్టీలకు తరలిస్తున్న వైనం**

**తవ్వకాలు జరుగుతున్న నిద్రమత్తులో అధికార యంత్రాంగం**

**అక్రమ తవ్వకాలు తక్షణమే నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్**

అక్షర దర్బార్,తొర్రూరు : మండలంలోని గుర్తూరు గ్రామంలో కంఠాయపాలెం రోడ్డుకు సమీపంలో ఉన్న కుంటలో రేగడిమట్టి అనుమతులకు మించి తవ్వకాలు చేస్తున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ తవ్వకాల వెనుక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారని ఆరోపిస్తున్నారు. కుంటలో తవ్విన రేగడి మట్టిని ఇటుకబట్టీలకు అమ్ముకుంటూ కొందరు భారీగా డబ్బులు సంపాదిస్తున్నట్లు సమాచారం. అనుమతులు ముగిసి ఐదు రోజులు గడుస్తున్నా ఈ దందా కొనసాగుతోంది. అనుమతులు కొన్ని కానీ గుర్తూరు గ్రామంలోని నల్లరేగడి మట్టిని తొర్రూరు మండలంలోని వెలికట్టే శివారులో ఇటుక బట్టీలకు మరియు నెల్లికుదురు మండలంలోని ఆకేరు వాగు శివారు కాచికల్ గ్రామానికి మరియు చుట్టుపక్కల ఉన్నటువంటి ఇటుక బట్టీలకు నల్లరేగడి మట్టిని తరలిస్తున్నారు. అధికార యంత్రాంగం మాత్రం చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. నల్లరేగడి మట్టిని కుంటలో అనుమతులకు మించి తవ్వకాలు జరుగుతున్న అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ముదిరాజ్‌లకు అండగా ప్రభుత్వం

- ముదిరాజులను బీసీ 'ఏ'లోకి చేర్చే ఆలోచనలో సర్కార్..
- కార్పొరేషన్ ఏర్పాటు చేసింది రేవంత్ సర్కారే : ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్
- ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరించాలి : మహాసభ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశ్..
- మేమెంతో మాకంతా కావాలి..
- రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలి : మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్



అక్షరదర్బార్, ములుగు: ముదిరాజ్ లకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ఏండ్ల నుంచి ఫలించని ప్రత్యేక కార్పొరేషన్ ను రేవంత్ సర్కార్ ఏర్పాటు చేసిందని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. మెపా ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ములుగు జిల్లాలో ముదిరాజ్ సింహగర్జన, చైతన్య ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమం మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముదిరాజ్ సింహగర్జన, చైతన్య రాలీకి ముఖ్యఅతిథులుగా ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్, మన ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జగన్మోహన్, మెపా రాష్ట్ర అధ్యక్షుడు రేగుల మొగిలి ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీస రమేష్ హాజరయ్యారు. ముందుగా హన్మకొండలోని కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ నివాసం నుంచి 100 కార్లతో ములుగుకు ర్యాలీగా బయలుదేరారు. గట్టమ్మ వద్ద ప్రత్యేక పూజలు చేసి.. బైక్ ర్యాలీతో వెంకటాపూర్ లోని సభ స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. గత ప్రభుత్వాలు ముదిరాజ్ లను రాజకీయంగా వాడుకున్నాయని, కాంగ్రెస్ సర్కార్ మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. అలాగే ముదిరాజ్ ల ప్రధాన డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ మార్చే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని చెప్పారు. హైదరాబాద్ లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి.. బీసీ ఏ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సాధించుకుంటామని పేర్కొన్నారు. ముదిరాజ్ లంతా ఒక్కతాటికి పైకి రావాలని, అప్పుడు మన డిమాండ్లు నెరవేరుతాయని చెప్పారు. అనంతరం ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ మాట్లాడుతూ.. ముదిరాజ్ లు రాష్ట్రంలోనే అత్యధికంగా ఉన్నారని, వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఏండ్ల నాటి కల అయిన బీసీ ఏలోకి మార్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఏండ్లు ముదిరాజ్ లు రాజకీయ పార్టీల మోసపూరిత హామీలకు బలవుతున్నారని, రాష్ట్రంలోనే అత్యధిక జనాభా ఉన్న ప్రజలకు చట్టసభల్లో తగిన ప్రాధాన్యత లేకుండా పోయిందన్నారు. కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర రాజకీయ పదవుల్లోనూ తీరని అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ స్పందించి ముదిరాజ్ లను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి చేర్చాలని కోరారు.

# ఇంటింటికి 'గ్రామ ఆరోగ్య రక్ష'

**- దమ్మన్నపేటను దత్తత తీసుకున్న స్వచ్ఛంద సంస్థ**

అక్షరదర్బార్, వరంగల్: పుట్టిన గ్రామం కోసం తాను చేయగలిగే దానిలో ఏదో ఒకటి చేయాలి అనే తపనతో అమెరికాలో వైద్యరంగంలో స్థిరపడిన వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన డాక్టర్ వీరమల్ల చరణ్ జిత్ రెడ్డి ఆ గ్రామానికి వైద్య సేవలు ఇంటింటికి అందించేందుకు తన స్వచ్ఛంద సంస్థ అయిన బన్ను ఆరోగ్యదా సేవా సంస్థ ద్వారా దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు.. ఇంటింటికి.. 'గ్రామ ఆరోగ్యరక్ష' పేరుతో గడప గడపకు వైద్య పరీక్షలు చేస్తూ ఉచిత మందుల పంపిణీకి సోమవారం శ్రీకారం చుట్టారు. గ్రామ ఆరోగ్య రక్షా - ఆరోగ్యానికి కవచం పేరుతో డాక్టర్ చరణ్ జిత్ రెడ్డి తన తండ్రి వీరమల్ల సాయిరెడ్డి జ్ఞాపకార్థం ఉచిత ఆరోగ్య శిబిరం 'మన గ్రామం - మన ఆరోగ్యం' మన ఆరోగ్య భవిష్యత్తు అనే ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ శిబిరం ద్వారా దమ్మన్నపేట గ్రామ వాసులకు మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు మరియు రక్తహీనత వంటి దీర్ఘకాలిక వ్యాధులపై ఇంటింటికి వెళ్ళి వైద్యుల ద్వారా ఉచిత స్క్రీనింగ్, ఆరోగ్య పరీక్షలు, సలహాలు, జాగ్రత్తలు, చికిత్స, ఆరోగ్య సూచనలు అందించేందుకు ఈ 'గ్రామ ఆరోగ్య రక్ష' కార్యక్రమం రూపొందించబడింది. ముఖ్యంగా.. దీర్ఘ కాలిక వ్యాధుల బారిన పడిన వారికి, స్వలకాలిక వ్యాధులతో బాధపడే వారికీ కూడా మందులు అందించడమే కాకుండా.. గ్రామాన్ని ఆరోగ్యంగా తీర్చిదిద్దడం అనే లక్ష్యంలో భాగంగా గ్రామంలోని 4వేల జనాభా, ఒక వెయ్యి ఇండ్లల్లోకి వారం నుంచి పది రోజుల పాటు హెల్త్ క్యాంపు నిర్వహించేందుకు ప్రస్తుతం ఏర్పాట్లు చేయడం జరిగింది.. దమ్మన్నపేట గ్రామంలోని ప్రతి ఒక్కరికి బ్లడ్, యూరిన్ టెస్ట్ ల్లో భాగంగా ఇదివరకే షుగర్ పెషేంట్స్ అయినవారికి హెచ్ బీఏ1సీ, కాన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్నవారికి పీఎస్ ఏ, రక్తహీనత తెలుసుకునేందుకు.. హెచ్ బీ, కిడ్నీ ఫంక్షనింగ్ తెలుసుకునేందుకు సీరం క్రియటినిన్, షుగర్ కోసం రాబ్స్ లాంటి టెస్టులు చేస్తున్నట్లు డాక్టర్ చరణ్ జిత్ రెడ్డి తెలిపారు.. ఇలా టెస్టులు చేసి గ్రామంలో ప్రజలందరికి అత్యవసర వైద్య సేవలు, దీర్ఘ కాలిక మందుల వాడకం, తాత్కాలిక సేవలు అవసరం ఉన్న వారిని గుర్తించడం జరుగుతుంది. గ్రామాన్ని పూర్తి ఆరోగ్యంగా తయారు చేయడంలో భాగంగా వైద్య పరీక్షల సందర్భంగా డేటా కలెక్ట్ చేస్తున్నట్టు తెలిపారు. అంతే కాక ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామంలో వైద్య పరీక్షలు చేయడంతో పాటు అనీమియా, షుగర్ లాంటి దీర్ఘకాళిక వ్యాదులు ఉన్నవారికి ఉచితంగా మందులు అందిస్తామన్నారు.



# రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకోవాలి

**క్షతగాత్రులను పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిరికొండ ప్రశాంత్**





అక్షర దర్బార్, చిట్యాల : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు వారి కుటుంబాలను ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సిరికొండ ప్రశాంత్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలం నైన్ పాక శివారు కుమ్మరి పల్లెలో బాధితులను సోమవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిరికొండ ప్రశాంత్ పరామర్శించి భరోసా కల్పించారు. శుక్రవారం కాటారం టోల్ గేటు సమీపంలో ఎనిమిది మంది ప్రయాణిస్తున్న ఆటోను కారు ఎదురుగా వచ్చి ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు. ఏడుగురికి తీవ్ర గాయాలు కావడంతో వారిని ఎంజీఎంకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న సిరికొండ ప్రశాంత్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వైద్యులను కలిసి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. పార్టీ తరఫున అండగా ఉంటామని గుంటుకు నరసింహ రాములు ఇతర కుటుంబ సభ్యులకు ఆయన భరోసా కల్పించారు. ఒకే కుటుంబానికి చెందిన వారు తీవ్రంగా గాయపడి ఆర్థికంగా చాలా నష్టపోయినందున వారి కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని ఆయన కోరారు.

# జీలుగ విత్తనాలతో భూమిలో సారం

**- మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి**

అక్షరదర్బార్, డోర్నకల్: వరి సాగు చేసే నేలల్లో జీలుగ విత్తనాలు చల్లడం వల్ల భూమిలో సారం పెరిగి అధిక దిగుబడి రాబట్ట వచ్చునని మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. కురవి మండల కేంద్రంలో ఆంధ్ర బ్యాంకు సొసైటీ, ఆగ్రోస్ సెంటర్ లలో రైతులకు జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నల్లు సుధాకర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ పచ్చి రొట్టె ను ప్రతి ఒక్క రైతు తన పొలంలో వరి సాగు కన్నా ముందు తప్పనిసరిగా వేసుకోవాలని సహజసిద్ధమైన నత్రజని స్థాపన జరిగి రైతుకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్, సొసైటీ డైరెక్టర్ సంజీవ, మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, జితేందర్, ఏఏఓ రాజేశ్వరి, చందూలాల్, కరణం రాజన్న తదితరులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

# అ'పూర్వ' సమ్మేళనం

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండలం కొప్పుల గ్రామంలోని శ్రీ విద్యానికేతన్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో టెన్త్ వరకు చదువుకున్న వారంతా పరకాలలోని లలితా కన్వెన్షన్ వేదికగా ఆత్మీయ వేడుకలో కలుసుకున్నారు. 20...25 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న వారంతా ఉన్నత చదువులు, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార తదితర రంగాల్లో, వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. నాడు తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఆఫీస్ అటెండర్ గా పనిచేసిన జహీర్ అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్యం కోసం రూ.15వేల ఆర్థికసాయం చేసి ఆదుకున్నారు. కార్యక్రమంలో కొలిపాక సూర్యప్రకాశ్, తోకల సమ్మిరెడ్డి, ఆకుతోట రాజేందర్, వేములపల్లి రమ, ముప్పు స్వప్న పాల్గొన్నారు.



# 'సూపర్' హాస్పిటల్ ఐకాన్

- నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు
- ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి పనుల పురోగతిపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష
- వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలన

అక్షరదర్బార్, వరంగల్: ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు అన్నారు. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసి కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆస్పత్రి ప్రాంగణంలోని సమావేశపు హాలులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజల వైద్య అవసరాల కోసం నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వేగవంతంగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. దేశంలోనే అత్యదిక నిధులతో మెరుగైన వైద్య సేవలు, ఆధునిక సదుపాయాలతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను నిర్దేశిత గడువు నాటికి పూర్తి చేయాలన్నారు. ఉత్తర తెలంగాణకు తలమానికంగా... జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలన్నారు. వరంగల్ లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఐకానిక్ హాస్పిటల్ అని పేర్కొన్నారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి ఇప్పటివరకు పూర్తయిన పనుల గురించి అధికారులు సీఎస్ కు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి మ్యాప్ లను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులను అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు వివరించారు. అంతకుముందు హైదరాబాద్ నుంచి వరంగల్ ఎన్ఐటి అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన రామకృష్ణారావుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు.





# చివరి రోజు భక్త జనహోరు

- కాళేశ్వరంలో ముగిసిన సరస్వతీ పుష్కరాలు
- 12 రోజులపాటు భక్తులతో కిక్కిరిసిపోయిన త్రివేణి సంగమం
- తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తజనం
- భక్తి పారవశ్యంతో ఉప్పొంగిన భక్తులు
- పూర్ణాహుతితో వైభవంగా ముగిసిన హోమాలు
- సమన్వయంతో సక్సెస్ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే
- ఆఖరి రోజు పుష్కర స్నానం ఆచరించిన సీఎస్ రామకృష్ణారావు, ప్రత్యేక స్పెషల్ సెక్రటరీ
- ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్
- ముగింపును పురస్కరించుకుని ఆకట్టుకున్న డ్రోన్ షో

అక్షరదర్బార్, కాళేశ్వరం:

దక్షణ కాశీ అయిన కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో సరస్వతీ పుష్కరాలు చివరి రోజు, సోమవారం శివుడికి అత్యంత పవిత్రమైన రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి దర్శనం కోసం వచ్చారు. త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించి ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈనెల 15న భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ మండలంలోని కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద సరస్వతీ పుష్కరాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు తదితరులు సరస్వతీ పుష్కరాల ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు. 12 రోజులపాటు సరస్వతి పుష్కరాలు విజయవంతంగా జరిగాయి. తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు కాళేశ్వరం తరలివచ్చి పుష్కర స్నానం ఆచరించారు. ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆదివారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కూడా పుష్కర స్నానం ఆచరించి ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. చివరి రోజు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ కాళేశ్వరం సందర్శించి పుష్కర స్నానం ఆచరించారు. ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పుష్కర స్నానం ఆచరించి ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పటికీ అన్ని శాఖల అధికారులను సమన్వయ పరుస్తూ సరస్వతి పుష్కరాలను సక్సెస్ చేయడంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే సఫలీకృతం అయ్యారు. పుష్కరాల ముగింపును పురస్కరించుకుని త్రివేణి సంగమం ఘాట్ వద్ద



జరిగిన డ్రోన్ షో భక్తులను ఆకట్టుకుంది.

**- భక్తి పారవశ్యంతో...**

గత పన్నెండు రోజులుగా గోదావరి, ప్రాణహిత, అంతరవాహిని సరస్వతీ త్రివేణి సంగమంలో పుష్కర స్నానం, స్వామి వారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం త్రాగునీరు సరఫరా, త్రివేణి సంగమం వరకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య ఆరోగ్యశాఖ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్, ఏదేని అస్వస్థతకు గురైన భక్తులకు వైద్య సేవలు అందించారు. పంచాయతీ రాజ్ విభాగం మూడు షిఫ్టుల వారీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్ డబ్ల్యూఎస్ శాఖ ద్వారా మంచినీరు, మరుగుదొడ్లు నిర్వహణ చేశారు. విద్యుత్తు శాఖ ద్వారా నిరంతరం విద్యుత్తు సరఫరా చేశారు. సోమవారం చివరి రోజు కావడంతో త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేసి భక్తులు దర్శనం చేసుకుని జిల్లా యంత్రాంగం, దేవాయ శాఖ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్ల క్రింద సేద తీరారు. భక్తులు సెల్ఫీలు, దిగుతూ శివయ్య సన్నిధిలో భక్తి పారవశ్యంతో ఉప్పొంగి పోయారు. చిన్నారులు అట బొమ్మలు కొనుగోళ్లు, శీతల పానీయాలు, నిమ్మ రసం, లస్సీ, విజయ డైరీ ఉత్పత్తులు, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ ఏర్పాటు చేసిన త్రాగునీరు సేవించి ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందారు.

**- పూర్ణాహుతితో...**

తెలంగాణ రాష్ట్ర ప్రజల సంపద, ఆరోగ్యం, వృద్ధి, పాడిపంటల శుభఫలితాల కోసం 12 రోజుల పాటు వైభవంగా నిర్వహించిన హోమాలు నేడు పూర్ణాహుతితో ముగిశాయి. సోమవారం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో జరిగిన ఈ మహా పర్వదినంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ వెంకటరావు, ఈఓ మహేష్ పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ 12 హోమాలు ప్రజల ఆర్థిక, శారీరక శ్రేయస్సు మరియు వ్యవసాయోత్పత్తి అభివృద్ధికి శుభపరిణామాలు కలగాలని ఆకాంక్షతో నిర్వహించినట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915